నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

శనివారం 7 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 7, 2023
YADADRI BHUVANAGIRI
పేజీలు PAGES : 12




బొమ్మలరామారం మండలం మర్యాల జడ్పీ ఉన్నత పాఠశాలలో సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించి విద్యార్థినులతో కలిసి టిఫిన్ చేస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

# పేద విద్యార్థులకు వరం..

# అల్పాహార పథకం

## సీఎం కేసీఆర్‌ది మానవీయ పాలన

ఎవరూ పస్తులు ఉండొద్దన్నదే ఆయన సంకల్పం

స్వరాష్ట్రంలోనే విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

అన్ని వర్గాలకు అండగా ప్రభుత్వం : ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

బొమ్మలరామారం మండలం మర్యాల, చండూరు మున్సిపాలిటీ బంగారిగడ్డలో సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రారంభం

వలిగొండలో పాల్గొన్న కలెక్టర్..

ఆయా నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులు, అధికారుల హాజరు

సంతోషం వ్యక్తం చేసిన విద్యార్థులు

మధ్య పేజీల్లో..

ముఖ్యమంత్రి అల్పాహారం పేద విద్యార్థులకు వరమని, పిల్లలు పస్తులతో ఉండొద్దనే సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. బొమ్మలరామారం మండలం మర్యాల జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ అల్పాహారం అందించడం ద్వారా పిల్లల్లో చదువుపై ఏకాగ్రత పెరుగుతుందన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని, స్వరాష్ట్రంలోనే సర్కారు బడుల్లో నాణ్యమైన భోజనంతోపాటు చదువు అందుతున్నదని తెలిపారు. చండూరు మండలం బంగారిగడ్డ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. అడుగకుండానే వరాలిస్తున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభోత్సవంలో కలెక్టర్ వినయ్‌క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

– బొమ్మలరామారం/వలిగొండ, అక్టోబర్6



భూదాన్ పోచంపల్లిలో కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం

# ధాన్యం కొనుగోళ్లకు యాక్షన్ ప్లాన్

ముందస్తు కొనుగోళ్లకు ప్రభుత్వం సన్నద్ధం

జిల్లాలో 293 కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళిక

పలు ప్రాంతాల్లో వరి కోతలు షురూ..

3.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా

సిద్ధంగా 36లక్షల గన్నీ బ్యాగులు

అందుబాటులో టార్పాలిన్లు, తూకం పరికరాలు, మాయిశ్చర్ యంత్రాలు

వానకాలం సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్లకు జిల్లా యంత్రాంగం సిద్ధమవుతున్నది. గతానికి భిన్నంగా ఈ సారి ముందస్తు కొనుగోళ్లు చేపట్టాలని భావిస్తున్నది. దీని ద్వారా ఎప్పటికప్పుడు ధాన్యం కొని రైతులకు ఇబ్బందులు లేకుండా చేయనున్నది. ఇందుకోసం ప్రణాళికతో జిల్లాలో 293 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నది. త్వరలోనే ధాన్యం కొనుగోళ్లు షురూ కానున్నాయి. ఈ సీజన్‌లో 3.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్లకు వచ్చే అవకాశం ఉన్నది. గన్నీ బ్యాగుల కొరత లేకుండా సంచులతోపాటు టార్పాలిన్లు, ధాన్యం రవాణాకు వాహనాలను అధికారులు సిద్ధం చేస్తున్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మి, మద్దతు ధర పొందేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు.

– యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ)

3లో..

# సబ్బండ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

గ్రామాలు, పట్టణాల అభివృద్ధి ఘనత సీఎం కేసీఆర్‌దే : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

గృహలక్ష్మి, కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల అందజేత

అభివృద్ధిలో ఆదర్శంగా తెలంగాణ

3లో..



వలిగొండలో కల్యాణ లక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



వలిగొండ జడ్పీహెచ్‌ఎస్‌లో టిఫిన్ చేస్తున్న విద్యార్థులు

# ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలి

ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మోత్కూరులో ఆయిల్ పామ్ మొక్కల పెంపకానికి శ్రీకారం

7లో..



మోత్కూరులో ఆయిల్ పామ్ మొక్కను నాటిన ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, చిత్రంలో ఆయిల్ ఫెడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి